# సంగ్రహణాత్మక మదింపు - 1 - 2016

## సాంఘిక శాస్త్రం

(తెలుగు మీడియం)

పార్టు - ఎ & బి

తరగతి : 8) (గరిష్ఠ మార్కులు : 80) (సమయం : 2-45 గం॥

మార్కులు : 60) పార్టు - ఎ (సమయం : 2-00 గం॥

సూచనలు :

1. ప్రశ్నాపత్రము చదువుకోవటానికి 15 నిమిషములు, జవాబులు రాయడానికి 2-30 గంటలు కేటాయించబడినది.
2. పార్ట్-ఎ ప్రశ్నలకు జవాబు పత్రంలో జవాబులు రాయాలి.
3. పార్ట్-ఎ ప్రశ్నాపత్రాన్ని విద్యార్థులు తమ వెంట తీసుకువెళ్ళవచ్చును.
4. మ్యాప్ మరియు పార్ట్-బి (బిట్ పేపర్)ను జవాబు పత్రానికి జతచేసి ఇన్విజిలేటరుకు ఇవ్వాలి.

### సెక్షన్ - 1

సూచన : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు. 4 x 2 = 8

1. భూమి, సముద్రం వేడెక్కడంలో గల తేడాలు వ్రాయుము.
2. ప్రజల న్యాయమైన కోర్కెలకు అధికారులు ఒప్పుకోకపోతే ప్రజలు ఏమి చేయాలి?
3. ఎస్కిమోల జీవన విధానాన్ని ప్రశంసిస్తూ వ్రాయుము.
4. ఆంధ్రప్రదేశ్ అవుట్‌లైన్ పటం గీసి, అమరావతిని గుర్తించండి.

### సెక్షన్ - 2

సూచన : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు. 5 x 4 = 20

5. వివిధ రకాల పటాలను గురించి తెలుసుకోవడానికి వివిధ ప్రశ్నలు తయారు చేయండి.
6. ఢిల్లీ కంటే సిమ్లా చల్లగా ఉండుటకు కారణాలను వివరింపుము.
7. క్విట్ ఇండియా ఉద్యమంలో గాంధీజీ పాత్ర వ్రాయుము.

[ Turn Over...

8. స్వాతంత్ర్యోద్యమ కాలంలో గల నాయకుల కృషిని ప్రశంసిస్తూ వ్రాయుము.

9. O

-6 -5 -4 -3 -2 -1 0 +1 2 3 4 5 6 7

పై స్కేలును పరిశీలించి ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

ఎ) $-4^{0}C$ మరియు $-6^{0}C$ లలో ఏ ఉష్ణోగ్రత ఎక్కువ.

బి) ఎన్ని డిగ్రీల ఉష్ణోగ్రత వద్ద నీరు గడ్డకడుతుంది?

## సెక్షన్ - 19

సూచన : 1. క్రింది అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

2. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు. **4 x 8 = 32**

10. **(ఎ) క్రింది పేరాను చదివి, దిగువ ప్రశ్నకు సమాధానం వ్రాయండి.**

సూర్యుడి నుంచి వెలువడే అతినీల లోహిత కిరణాల వంటి ప్రమాదకరమైన కిరణాలు నేలను చేరుకోవు. ఈ కారణం వలనే భూమిపై జీవనం సాధ్యమైనది. సౌరశక్తిలో కొంతభాగాన్ని వాతావరణంలోని మబ్బులు, పొగ, ధూళి పరావర్తనం చేస్తాయి లేదా గ్రహిస్తాయి.

ప్రశ్న:- పొగ,ధూళితో వాతావరణం మరింత కలుషితమైతే ఏమౌతుంది?

(లేదా)

**(బి) క్రింది పేరాను చదివి, దిగువ ప్రశ్నకు సమాధానం వ్రాయండి.**

అందరి ప్రయోజనాల గురించికాక ఒక ప్రత్యేక మతస్తుల ప్రయోజనాలను మతతత్వం ప్రోత్సహిస్తుంది. ఆ మతస్తుల ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని రాజ్యాన్ని, ప్రభుత్వాన్ని నడపాలని అది నమ్ముతుంది. ఇందుకు విరుద్ధంగా చిన్న సమూహాలకంటే జాతి పెద్దదని, ఏ మతమూ లేనివాళ్ళతో సహా అందరి ప్రయోజనాలను జాతీయవాదం కోరుకుంటుంది. ఈ దృక్పథాన్ని లౌకిక దృక్పథం అంటారు. మత సంబంధ వ్యవహారాలలో ప్రభుత్వం జోక్యం చేసుకోకూడదు. అలాగే ప్రభుత్వంలో మతాలు జోక్యం చేసుకోకూడదని ఇది భావిస్తుంది. ఏ ఒక్క మతానికో ప్రాధాన్యత ఇవ్వకుండా అన్ని మతాలను సమానంగా చూడాలి. ఈవిధంగా లౌకిక దృక్పథం, మతతత్వం విరుద్ధ అభిప్రాయాలు కల్గియున్నాయి.

ప్రశ్న:- లౌకికతత్వం, మతతత్వ దృక్పథాలపై నీవు వ్యాఖ్యానించుము.

[ Contd...3

11. (ఎ) ఈ క్రింది పట్టికను చదివి, అర్థం చేసుకొని దిగువనిచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

| మితవాద యుగం 1885-1905 | అతివాద యుగం 1905-1920 | గాంధీ యుగం 1920-1947 |
|---|---|---|
| గోపాలకృష్ణ గోఖలే, మహదేవ గోవింద రనడే, W.C బెనర్జీ, సురేంద్రనాథ్ బెనర్జీ, R.C దత్త. | బాలగంగాధర తిలక్, లాలా లజపతిరాయ్, బిపిన్ చంద్రపాల్, అరవింద్ ఘోష్. | 1920 - సహాయ నిరాకరణ ఉద్యమం<br>1922 - చౌరి చౌరా సంఘటన<br>1930 - ఉప్పు సత్యాగ్రహం<br>1942 - క్విట్ ఇండియా ఉద్యమం |

పై పట్టికను పరిశీలించి ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

1) 'స్వరాజ్యం నా జన్మహక్కు' అని నినదించిన నాయకుడు ఎవరు?
2) చౌరి చౌరా సంఘటన గురించి రెండు వాక్యాలు వ్రాయుము.
3) మితవాద నాయకులు పేర్లు వ్రాయుము.
4) 'సాధించు లేదా మరణించు (Do or Die)' అన్న నినాదాన్ని గాంధీజీ ఏ ఉద్యమ సందర్భంగా ఇచ్చారు?

(లేదా)

(బి) ఈ క్రింది పట్టికను చదివి, అర్థం చేసుకొని దిగువనిచ్చిన ప్రశ్నలకు సమాధానాలు వ్రాయుము.

| రాష్ట్రం | జనసాంద్రత | రాష్ట్రం | జనసాంద్రత |
|---|---|---|---|
| ఆంధ్రప్రదేశ్, | 308 | మహారాష్ట్ర | 365 |
| అరుణాచల్ ప్రదేశ్ | 17 | మేఘాలయ | 132 |
| అస్సాం | 397 | మిజోరాం | 52 |
| బీహార్ | 1102 | నాగాలాండ్ | 119 |
| ఛత్తీస్‌ఘడ్ | 189 | ఒడిషా | 269 |
| గోవా | 394 | పంజాబ్ | 550 |
| గుజరాత్ | 308 | రాజస్థాన్ | 201 |
| హర్యానా | 573 | సిక్కిం | 86 |
| హిమాచల్ ప్రదేశ్ | 123 | తమిళనాడు | 555 |
| జమ్మూ కాశ్మీర్ | 56 | తెలంగాణ | 310 |
| జార్ఖండ్ | 414 | త్రిపుర | 350 |
| కర్నాటక | 319 | ఉత్తరాఖండ్ | 189 |
| కేరళ | 859 | ఉత్తర ప్రదేశ్ | 828 |
| మధ్యప్రదేశ్ | 236 | పశ్చిమ బెంగాల్ | 1030 |

[ Turn Over...

1) జనసాంద్రత అనగా నేమి?

2) 250 కంటే తక్కువ జనసాంద్రత గల రాష్ట్రాలను తెలుపుము.

3) 1000 కంటే ఎక్కువ జనసాంద్రత గల రాష్ట్రాలు ఎన్ని? అవి ఏవి?

4) అరుణాచల్ ప్రదేశ్‌లో అతి తక్కువ జనసాంద్రత ఉండటానికి గల రెండు కారణాలు వ్రాయుము.

12. (ఎ) బ్రిటీష్ వారి పాలనా కాలంలో గల భూమిలేని కౌలు రైతుల స్థితిగతులకు, నేటి కౌలు రైతుల స్థితిగతులు ఏ విధంగా భిన్నమైనవి? ఎందుకు?

(లేదా)

(బి) ఇటీవల పెరుగుతున్న గ్లోబల్ వార్మింగ్ (భూతాపం పెరగడం) వలన ధృవప్రాంత ప్రజలపై ఏ విధమైన ప్రభావం చూపిస్తుందో వ్రాయండి?

13. **(ఎ) మీకివ్వబడిన భారతదేశ పటంలో క్రింది వానిని గుర్తించుము.**

1. ముంబయి
2. కోల్‌కత
3. సిమ్లా
4. హైదరాబాద్

**(లేదా)**

**(బి) మీకివ్వబడిన భారతదేశ పటంలో క్రింది వానిని గుర్తించుము.**

1. గంజాం
2. అవధ్
3. లక్నో
4. చెన్నై